**కథ**

**"తాతయ్యా-కొత్త పట్టాలు!" లేడి పిల్లలా గంతులేస్తూ ఐదేళ్ల అమూల్య డ్రాయింగ్ రూంలో వాలుకుర్చీలో విశ్రాంతి తీసుకుంటున్న రఘునాథం దగ్గరకొచ్చింది. "బామ్మ కొనిపెట్టింది తెలుసా?" అంటూ.**

# మేలుకున్న మనసు

''అలాగా, దా, రా ఇలారా చూద్దాం!'' చేతులు చాచి మనవరాల్ని ఎత్తుకుని ఒళ్లో కూర్చోబెట్టుకున్నాడు రఘునాథం. ''ఏవీ చూడనియ్. అరె భలే బాగున్నాయే! ఓ..వీటికి బుల్లి గజ్జెలు కూడా ఉన్నాయే! అమ్మ తల్లి నడుస్తుంటే ఛన్ ఛన్‌మంటాయిరా!'' మనవరాలి కాలిపట్టాలు సవరిస్తూ ముద్దులాడుతున్నాడు రఘునాథం.

''మరి నేను దాక్కుంటానికి వెళ్లేప్పుడు ఛన్ ఛన్‌తో అపూ, బుజ్జికి నేనెక్కడున్నదీ తెలిసిపోతుందిగా!'' అమూల్య తన భారీ సమస్యను దిగులుగా వెలిబుచ్చింది.

''ఓ..అదా? అప్పుడేం చెయ్యాలో తెలుసా? మెల్లిగా కాలివేళ్ల మీద ఇలా..ఇలా నడుస్తూ పట్టాలు చప్పుడు కాకుండా వెళ్లి దాక్కోవాలి. తెలుసా?'' మెల్లిగా ఎలా నడవాలో చేతి చూపుడు వేలు నడిమివేలుతో చూపించి-మనవరాలి చెక్కిలి మీద చిటికె వేశాడు రఘునాథం.

''తాతయ్యా..?'' ప్రశ్నార్థకంగా రఘునాథం కళ్లలోకి చూస్తూ ఆగిపోయింది అమూల్య. మిలమిలలాడే ఆ కళ్లలోకి చూస్తుంటే రఘునాథానికి మానస సరోవరంలోకి తొంగి చూసినప్పటి ప్రశాంతత.

''ఏమిట్రా?'' ఆగిపోయిన మనవరాల్ని ప్రోత్సహిస్తూ-దుబ్బులాంటి ఉంగరాల జుట్టులోంచి వేళ్లు పోనిచ్చి లాలనగా నిమురుతూ అడిగాడు రఘునాథం.

''తాతయ్యా-నువ్వు బామ్మతో మాట్లాడవా?'' రహస్యం అన్నట్లు గోప్యమైన స్వరంలో అడిగింది అమూల్య- తల అడ్డంగా తిప్పుతూ.

''హ..హ..ఎందుకు..ఎందుకు మాట్లాడనూ?'' తను ఊహించని ప్రశ్నకు తేలిగ్గా సమాధానమిచ్చే ప్రయత్నంలో ''అలా అని నీకెవరు చెప్పారు?'' ఎదురు ప్రశ్న వేశాడు నవ్వేస్తూ.

''నాకు తెలుసు నువ్వు మాట్లాడవు'' తాతగారి మీసాలు సవరిస్తూ బుంగమూతి పెట్టి తన అభియోగాన్ని రెట్టించింది అమూల్య.

ఎక్కడో జేగంటల మోత. ఆ శబ్దంలో తన గొంతు తనకే విన్పించటం లేదు.

''మాట్లాడతానురా. ఎందుకు మాట్లాడను?''

''నిన్నంతా మాట్లాడలేదు. ఇవాళ ప్రొద్దుట్నించి మాట్లాడలేదుగా మరి?''.

'తను-నిన్నట్నించి సావిత్రితో మాట్లాడలేదా? ఆ విషయాన్ని ఐదేళ్ల అమూల్య గమనించిందా?'

''బామ్మా, నువ్వూ-పోట్లాడుకున్నారా తాతయ్యా?'' రఘునాథం ఆలోచనల్ని తెంచుతూ మరో ప్రశ్న.

''నువ్వెప్పుడు చూశావు అమ్మతల్లీ!'' తనని తను కూడదీసుకుంటూ ఎదురు ప్రశ్న వేశాడు రఘునాథం మనవరాల్ని రెండు చేతులూ చాచి ఎదురుగా పట్టుకుని.

''మరెందుకు నువ్వు బామ్మతో మాట్లాడవ్? అస్సలు కా కొట్టేశావా?'' తాతగారి ముఖంలో ముఖం పెట్టి క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్న లాయర్ పోజులో ప్రశ్న.

''ఓ మైగాడ్. ఎవరు చెప్పార్రా నీకివన్నీ?'' మనవరాల్ని మురిపెంగా హత్తుకుంటూ ఆశ్చర్యపోయాడు.

''నాకన్నీ తెలుసు. డాడీ రోజూ మమ్మీతో ఎన్ని కబుర్లు చెప్తారో తెలుసా? ఆఫీసు నుంచి వస్తూనే షూస్ కూడా తియ్యకుండా-బాడ్ బాయ్-మమ్మీ ఎక్కడుంటే అక్కడికి వచ్చేస్తారు 'రాజీ-ఏం చేస్తున్నావ్?' అంటూ. మమ్మీ టీ తెస్తుంది. ఇద్దరూ డైనింగు టేబుల్ దగ్గర కూచుంటారు. నేనూ టేబుల్ మీద కూచుంటాననుకో. మమ్మీ తన షాపింగ్, నా స్కూలు, పక్కింటి ఆంటీ అన్ని సంగతులు చెప్తుంది. డాడీ వాళ్ల ఆఫీసు కబుర్లు బోల్డు చెప్తారు. రాత్రి డిన్నర్ దగ్గర డాడీ- కూర పప్పు, పులుసు అన్నీ బాగున్నాయని-రోజూ చెప్తారు. తాతయ్యా మమ్మీ వంట యమ్మీగా చేస్తుంది తెలుసా?'' గడగడ చెప్పుకుపోతోంది అమూల్య. ఏదో భ్రాంతిలో వింటున్నాడు-తను సావిత్రి వంట ఎప్పుడు మెచ్చుకున్నాడో జ్ఞాపకం చేసుకునేందుకు ప్రయత్నిస్తూ.

''బామ్మ గోంగూర పులుసు కూర యమ్మీగా చేసింది గదు తాతయ్యా!''

''అవున్రా'' అప్రయత్నంగా జవాబు.

''రెండుసార్లు వేయించుకు తిన్నావుగదా! బాగుందని ఒక్కసారైనా చెప్పలేదేం బామ్మతో?'' నేరుగా చేతిలోనే పేలింది టపాకాయ.

''అమ్మూ ఇక్కడున్నావా! రా..వెళ్లొస్తాం నాన్నా'' కొడుకు కోడలు సూట్‌కేస్‌తో తిరుగు ప్రయాణానికి బయటికొచ్చారు.

''తాతయ్యా-బై'' తాతగారి ఒళ్లో నుంచి చెంగున దూకి పరిగెత్తింది అమూల్య. పండక్కి వచ్చిన కూతురూ అల్లుడూ నిన్ననే వెళ్లారు. కొడుకూ, కోడలు, మనవరాలూ ఈరోజు. కుర్చీలోంచి లేచి గుమ్మం దగ్గర వాళ్లకు వీడ్కోలు చెప్పి, మరోసారి మనవరాల్ని హత్తుకుని ముద్దాడి, ఆటోలో కూర్చోబెట్టి, ఆటో మలుపు తిరిగాక లోపలికి తిరిగారు రఘునాథం, సావిత్రి. వెళ్లే ఆటోను చూస్తూ చీరకొంగుతో కళ్లు వత్తుకుంటున్న భార్యను- ''ఎందుకా ఏడుపు-అనవసరంగా?'' అంటున్న భర్తవైపు చూడకుండా ఇంట్లోకి నడిచింది సావిత్రి.

★ ★ ★

కుర్చీలో కూర్చొని కాగితాలు తిరగేస్తున్నా రఘునాథం మనసు కళ్లముందరి పేపర్లోని విషయం మీద లగ్నం కావటం లేదు. మనవరాలి పసిగొంతు లోపల్నుంచి ''తాతయ్యా నువ్వు బామ్మతో మాట్లాడవా?'' పదే పదే ప్రశ్నిస్తోంది. రాను రాను ఆ స్వరం మార్దవమౌతున్నది. ఆ ప్రశ్న భారమౌతున్నది. కాగితాలు టేబుల్ పై వదిలేసి, వాలుకుర్చీలో కూర్చుని వెనక్కు వాలాడు. ఐదేళ్ల అమూల్య రెండు రోజుల్లో తనను వేలెత్తి చూపింది. ఆ విషయం తను ఇంతవరకూ నలభై సంవత్సరాల కాపురంలో ఆలోచించలేదు. అందులో ఆలోచించటానికి ఏముంది? తను సావిత్రితో ఎందుకు మాట్లాడడు? మాట్లాడకపోవటానికి కారణం ఏముంటుంది? అయినా రోజూ మాట్లాడేందుకు ఏం విషయాలుంటాయ్? ఊళ్లో తను పేరున్న లాయరు. పొద్దున నిద్రలేవక ముందునించే తనకోసం కాచుకోనుండే పార్టీలు, పెద్దమనుషులు, ఊపిరి సలపనివ్వకుండా కేసులు, వీటన్నిటితో తను ఎవరితోనైనా కబుర్లు చెబుతూ కూర్చోవటానికి తీరికేది? మనసు ఆత్మరక్షణకు పునాదులు వేస్తున్నా హృదయం వెనకనుంచి ప్రశ్నిస్తుంది- 'నిజంగానే నీకు తీరికలేదా? నీ స్నేహితులతో, అవసరానికి ఉపయోగపడతారనిపించిన పెద్దమనుషులతో ఎన్నెన్ని సాయంత్రాలు, ఎన్నెన్ని రాత్రులు క్లబ్బుల్లోనూ బారుల్లోనూ గడిపావో జ్ఞాపకముందా?'

అఫ్‌కోర్స్-మనసు మళ్లీ ఆత్మరక్షణ


వాదం-స్నేహితులు, పార్టీలు, పెద్దమనుషులు అంటే ఆ విషయం వేరు. వాళ్ళకు తనకు పరస్పరం అనేకమైన లావాదేవీలు ఉంటాయి. అదీకాక వాళ్లంతా తనతో సమతూగగల చదువు సంధ్యలు, అనుభవం, లోకజ్ఞానం హోదా కలవాళ్లు. వాళ్లతో మాట్లాడే విషయాలు, వాటిస్థాయి వేరు. ఆ చర్చలకూ ఇంట్లో పెళ్లాంతో కబుర్లకూ పోలికేమిటి?

''తాతయ్యా నువ్వు బామ్మతో మాట్లాడవా?'' ఎక్కడో గుండెలోతుల్లోనుంచి ఆ చిన్నారి స్వరం తనను నిలదీస్తోంది.

'అవును. ఎందుకనీ?' మగత నిద్రలోకి జారుకుంటున్న మనసుకు ప్రశ్న. ఆ మగతలోనే


''సావిత్రి'' నింపాదిగా దృఢస్వరంతో వచ్చిన జవాబు తనను ఆకట్టుకుంది.

''ఏం చదివావ్?'' అన్న



★ ★ ★

ఆ బొమ్మ-సావిత్రితో ఏదో మాట్లాడాలన్నకోరిక-కలకత్తా జాంపండు తినాలనిపించినట్టు-ఇంతలో నాన్న ఏమనుకుం



వెనక్కు-ఇంకా వెనక్కు-సావిత్రి సాహచర్యంలో-రోజులు-నెలలు-సంవత్సరాలు-వెనక్కు-ఇంకా..ఇంకా...

★ ★ ★

తనకు పెళ్లిచూపులు. అమ్మా, నాన్న అక్కతో మొదటిసారి ఆ గ్రామం వచ్చాడు. రైలు స్టేషను నుంచి ఆరు మైళ్లు. తమను ఆహ్వానించటానికి ఆడపెళ్లివారి తరపున అమ్మాయి మేనమామ రెండు రెండెడ్ల బండ్లు తీసుకుని స్టేషనుకొచ్చారు. డొంకదారిలో ఆరుమైళ్ళూ గడిచి పెళ్లిచూపులకు చేరేసరికి రెండు గంటలు పట్టింది. వాళ్ల తాహతు కొద్దీ మర్యాదలు బాగానే జరిపారు.

ఎఱ్ఱని నూలు చీరెలో తెల్లగా బొద్దుగా ఉన్న ఆ అమ్మాయి బాగానే ఉన్నదనిపించింది తనకు.

''అమ్మాయ్ నీ పేరేమిటి?'' అన్న తల్లి ప్రశ్నకు.

అక్క ప్రశ్నకు-

''నాలుగో తరగతి'' అదేదో ఎం.ఏ. అన్నంత ధీమాగా తన అక్కవైపు చూస్తూ సమాధానం ఇచ్చినప్పుడు ఆ కళ్లు తన్ను ముగ్ధుణ్ని చేశాయి.

''ఇదిగో అమ్మాయ్, మావాడు స్కూల్ ఫైనల్ తెలుసా! మీవాళ్లు ఎవరైనా హైస్కూలుకెళ్లారా?'' అక్క గీరగా అంటున్న మాటలు తను పూర్తిగా వినదలుచుకోలేదు. అయినా అమ్మాయి తరపువాళ్లెవరూ హైస్కూలు గడప ఎక్కలేదన్న విషయం తన మనసులో నాటుకుంది.

**గర్నెపూడి రాధాకృష్ణమూర్తి**

టారో-అమ్మ, అక్కయ్య ఏమంటారో-పెళ్లికొడుకు కాబోయే తను కొంచెం బెట్టుగా ఉండటం మంచిది- అనే కలగూరగంప ఆలోచనలు తనను నోరు తెరవనియ్యలేదు. నలభై ఏళ్ల తర్వాత ఈనాడు తన మనసు ఆనాడు తను జారవిడుచుకున్న అవకాశాన్ని అవలోకించి బుఱ్ఱమీద ఠపీమని కొట్టుకున్నది.

★ ★ ★

పెళ్లయిన ఏడాదిన్నరకు సావిత్రి కాపురానికొచ్చింది. అప్పటికి తమ్ముడు హైస్కూలు చదువుకోసం తన దగ్గరికొచ్చాడు. చెల్లెలికి పెళ్లయి కాపురానికి వెళ్లిపోయింది. నాన్న మొదట్నించీ చండశాస

నుడు-తను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అనే రకం. ఇంట్లో ఎవరూ లేకపోవటంతో ఆయన అథారిటీ అంతా అమ్మపైకి మళ్లింది. ఆ బాధలు భరించలేక అమ్మ తన దగ్గరికొచ్చింది. హఠాత్తుగా బావగారు పోవటంతో అక్క తన పంచ చేరింది. తన ప్లీడరు గుమాస్తా ఉద్యోగంలో వచ్చేది చాలక తను బట్టల కొట్లో లెక్కలు రాస్తూ సాయంకాలాలు గడిపేవాడు. ఉదయం నుంచి సాయంత్రం దాకా రెక్కలు విరుచుకు వచ్చిన తను ఎవరు వండుతున్నారో, ఎవరు పెడుతున్నారో తను ఏం తింటున్నాడో గమనించకుండానే నిద్ర పట్టేది. తనకు ఎప్పుడు నిద్రపట్టేదో కోరికలు బుసకొట్టినప్పుడు అర్ధనిద్రలోనే యాంత్రికంగా ఏం జరిగేదో తెలిసేలోపున తెల్లవారిపోయేది. అప్పటికే సావిత్రి వంటయింట్లో కాఫీ కార్యక్రమంతో సతమతమవుతుండేది. అక్క తన మూడోతరగతి చదువుతోనే-రామాయణ భారత గ్రంథాలు పఠనం చేస్తూ శ్రోతగా తల్లిని ప్రక్కన కూర్చోబెట్టుకుని కదలనిచ్చేది గాదు. దానికి తోడు ఇరుగు పొరుగు అమ్మలక్కలు పురాణ శ్రవణానికి తయారయ్యేవారు. ఫలితంగా వారంలో ఒక్కరోజు ఆదివారం కూడా సావిత్రి తనకు కనపడేదిగాదు..వంటఇంట్లో -లేకపోతే బావి దగ్గర-వదిన శ్రమ గమనించిన తమ్ముడు ఎప్పుడైనా నీళ్లు తోడటం లాంటి సహాయం చెయ్యబోతే-''నీకెందుకురా ఆ ఆడంగి పనులు. వచ్చి కూర్చుని నీ చదువు నువ్వు ఏడువు'' అని రంకలేసేది అక్క. రెండు సంవత్సరాలు ఈ ఎదురీతలో ఎలా గడిచాయో తెలిసేలోపల సావిత్రి మగ బిడ్డను ప్రసవించింది.

''అబ్బాయికి రమణ అని పేరు పెడదామా?'' కాపురానికొచ్చిన రెండు సంవత్సరాల్లో సావిత్రి తనను నోరు తెరిచి అడిగిన మొదటి కోరిక. ఆ విషయంలో తనకేమీ నిశ్చితాభిప్రాయం లేదు. అలాగేనన్నట్లు తలూపాడు బారసాలకెళ్లిన తను.

''ఒరే రఘూ నేను వేణుగోపాలస్వామిని పూజ చేస్తానని నీకు తెలుసుగా. వీడికి వేణుగోపాల్ అని పేరు పెడదాం. నేను ముద్దుగా వేణూ అని పిల్చుకుంటాను. కదురా నాన్నా!'' అన్నది అక్కగారు పుట్టింటి నుంచి కొడుకునెత్తుకొచ్చిన సావిత్రి చేతుల్లోంచి మేనల్లుడ్ని తీసుకుని ముద్దులాడుతూ.

''నీ యిష్టం అక్కయ్యా'' అన్నాడు తను యాంత్రికంగా. సావిత్రి ఒకసారి తనవైపు చూసి తల వంచుకుని లోపలికి వెళ్లింది.

★ ★ ★

అప్పుడు సావిత్రి చెప్పి ఉండవలసింది 'నా బిడ్డ-నాకిష్టమైన పేరు పెట్టుకుంటానని.' ఎక్కడో తన మనసు బలహీనంగా మూలిగింది.

'ఏం నువ్వెందుకు అనలేకపోయావ్-'తనకి ఇష్టమైన పేరు పెట్టేసుకుందిలే అక్కయ్యా' అని?'

ఏం నీ భార్య మాటంటే విలువలేదా? లేక నీకూ ఆ పేరు ఇష్టం లేదా? అలా అయితే సావిత్రి అడిగినప్పుడు ఎందుకు సరేనన్నావ్? లేకపోతే అక్క అంటే అంత గౌరవమా లేక భయమా? లోనుంచి తనను ఎవరో నిలదీసి ప్రశ్నిస్తున్నారు.

'కనీసం సావీ (సావిత్రిని అలా పిలవాలని ఉండేది. ఎప్పుడో ఒకసారి తను అలా పిలవటం విన్న అక్కగారు 'సావి ఏమిటి బావిలాగ. పెళ్లాల్ని ఏమే అనో ఒసే అనో పిలవొచ్చు. ఆవిడ హోదా ఏం తరిగిపోదు అలా పిలిస్తే' గయ్‌మన్నది.) తనను అడిగినా బావుండేది. తనే ఏదో విధంగా నచ్చ జెప్పేవాడు' మనసు ఊరుకోవటం లేదు.

''సావిత్రి మనసు ఎంత నొచ్చుకుందో నీకు తెలియదా? నువ్వెందుకు ఆమెకు నచ్చజెప్పే ప్రయత్నం చెయ్యలేదు? నీ అహం అడ్డొచ్చిందా లేక సావిత్రికి అంత దూరం ఆలోచించే శక్తి లేదనుకున్నావా?'' ఎవరు తనను ఇలా నిలదీసి అడిగి మందలిస్తున్నారు?

ఇదంతా గతజల సేతుబంధం. తరుణం మించిపోయింది.

★ ★ ★

ఈ ప్లీడరు గుమాస్తా జీతం, బట్టలకొట్లో లెక్కలతో జీవితం గడపటం కష్టం- కష్టంలో కష్టం అని రెండు నెలలు శ్రమించి టైపు నేర్చుకున్నాడు. వెంటనే ప్లీడరుగారి దగ్గర శలవు తీసుకుని కోర్టుకెదురుగా తన టైప్‌రైటింగ్-ఒక రూం అద్దెకు తీసుకుని ఆరంభించాడు. ఇన్నాళ్ల పరిచయాల వల్ల టైపింగ్ పని బాగానే నడిచింది. అదే సమయంలో తను ప్రైవేటుగా ఇంటర్‌మీడియట్, బి.ఏ., ఆ తర్వాత లా-వరసగా గట్టెక్కాడు. అయిదారు సంవత్సరాలు రెక్కలొచ్చి ఎగిరపోయినై. ఇంట్లోకి అవసరమైనవి తెచ్చిపడెయ్యటమే తప్ప ఏం జరుగుతున్నదీ-ఎవరు వస్తున్నారు-ఎవరు పోతున్నారు-అనే ఆలోచనకు వ్యవధి లేకపోయింది. ఆ పరుగులో సావిత్రి ఎక్కడ ఉన్నదో-ఎలా వున్నదో-ఏం చేస్తున్నదోనన్న స్పృహే తనకు లేదు. ఇక తను తిన్నదో లేదో పరామర్శించే ప్రసక్తి ఎక్కడ?


''ఇంకొంచెం అన్నం పెట్టుకోండి''

''కూరవెయ్యనా?''

''నెయ్యి వేయించుకోండి'' భోజనాల దగ్గర సావిత్రి వడ్డిస్తూ అడుగుతూంటే ''ఊ'' అనో ''ఊహు'' అనో తన జవాబు. అదే తమ ఇద్దరి మధ్య సంభాషణ. ఎన్నడైనా తను పెందలాడే ఇంటికివస్తే సావిత్రి మంచినీళ్లు, కాఫీతో వచ్చి నోరు తెరిచే ప్రయత్నం చేసేది. ''ఇదిగో

### శ్రీదేవి అంటే ఇష్టం

**తెలుగు ప్రేక్షకులు శ్రీదేవిని ఎప్పటికీ మర్చిపోలేరు. చాలామంది హీరోయిన్లు ఆమె తమకి ఆదర్శం అంటూ చెబుతుంటారు. 'ఒకరికి ఒకరు'తో టాలీవుడ్‌లోకి తెరంగేట్రం చేస్తున్న ఆర్తి ఛాబ్రియా శ్రీదేవి నటన అంటే ఇష్టం అని చెబుతోంది. 'గ్లామర్‌గా తయారవ్వడానికి గంటలకొద్దీ కేటాయిస్తానని చెప్పే ఆర్తి సినిమా సక్సెస్ కావాలంటే అందం ముఖ్యం అంటోంది. కళ్లతో ప్రేక్షకుల్ని కట్టిపడేసే హీరోయిన్లకి ఇక తిరుగే ఉండదు. నటనతో పాటు అందాన్ని నిలుపుకోవాలి' అంటూ తెగ అనుభవం ఉన్నదానిలా చెబుతోంది. అన్నట్టు ఆర్తి ఓ హిందీ సినిమాలో కూడా నటిస్తోంది.**



వాడు అసలే అలిసిపోయి వచ్చాడు. రోజంతా పని, తర్వాత చదువు- అదీ వానాకాలపు చదువుకాదు. నా తమ్ముడు లా చదువుతున్నాడు. తెలుసా? వాడికి పోచికోలు కబుర్లకు తీరిక లేదు. వాడిని కొంచెం విశ్రాంతి తీసుకోనియ్. పోయి భోజనాల సంగతి చూడు'' అంటూ అక్కగారు సావిత్రిని అక్కడ్నించి తరిమేది. ఫలితంగా తనకు తీరిక దొరకక, అవకాశం వచ్చినప్పుడు ఇలాంటి అవాంతరాలతో తను సావిత్రితో కూర్చుని నాలుగు కబుర్లు చెప్పవచ్చుననీ-సావిత్రికీ ఆ ఆశ ఉంటుందనే విషయం మర్చిపోయాడు. అంతేకాదు, తను సాధించిన డిగ్రీలతో పై అంతస్తులకెక్కాలనీ-దాంతో తమ ఇద్దరి మధ్య నిశ్శబ్దం విస్తరించిందనీ తనకు తెలుస్తూనే ఉన్నది.

ఆ నిశ్శబ్దంలోనే తను న్యాయశాస్త్రంలో పట్టం సాధించాడు. తన పట్టుదల, కృషి గమనిస్తున్న తన ప్లీడరు లక్ష్మీనారాయణగారు స్వయంగా పిలిపించి తన దగ్గర జూనియర్ లాయర్‌గా చేర్చుకున్నారు. కొత్తవాళ్లకు ''నా దగ్గర గుమాస్తాగా చేసి ఇప్పుడు లాయర్ అయ్యాడయ్యా. పట్టుదల కృషి అంటే అలావుండాలి'' అని లక్ష్మీనారాయణగారు తనను పరిచయం చేస్తుంటే- రఘునాథానికి గర్వంగా ఉండేది. ఆ సంవత్సరం పాటు లక్ష్మీనారాయణగారి అనుభవాన్ని, తన విద్యనూ శ్రమతో రంగరించి ఔపోసన పట్టాడు రఘునాథం. సంవత్సరాంతంలో బోర్డ్ కట్టి పోటీకి సిద్ధమయ్యాడు. ప్లీడరు గుమాస్తాగా తన పూర్వ పరిచయాలు తమ ఊరి నుంచి, అక్కగారి, అత్తగారి తరపునించి బంధువులు, పరిచయస్థుల సహకారంతో తనకు వెతుక్కోకుండానే కేసులు దొరికి-చేతినిండా పని. ఏడాది తిరిగేలోగా ఉదయం నిద్ర లేచింది మొదలు- రాత్రి పదిగంటల దాకా పార్టీలు కేసులు, గుమాస్తా, కోర్టు, నోట్సులతో ఊపిరిసలపనంత పని అయింది. తన పేరు, సంపాదన చక్రవడ్డీలా పెరిగిపోతున్నై. పిల్లలు పెద్దవాళ్లవుతున్నారు. వాళ్లు ఏం చదువుతున్నారో, ఎలా చదువుతున్నారో-ఎక్కడికి వెళ్తున్నారో-ఎప్పుడు వస్తున్నారో-ఇంట్లో ఉన్నారో లేదో తెలుసుకునే తీరిక ఓపిక లేకుండాపోయినై. ఇక సావిత్రితో తీరిగ్గా కూర్చుని మాట్లాడే సావకాశం ఎక్కడ?

కాలప్రవాహంలో అమ్మ, నాన్న, అక్కయ్య వెళ్లిపోయారు. వేణుకు పెళ్లి అయి ముంబయిలో ఉద్యోగం. ఇందు పెళ్లయి ఢిల్లీలో కాపురం. మరో సంవత్సరంలో మురళి ఇంజనీర్ అవుతాడు. ప్రియ బి.కాం. చదువుతోంది.

★ ★ ★



ఇన్ని సంవత్సరాలలో పిల్లల చదువువిషయంలో గాని, పెళ్లిళ్ల విషయంలోని తను సావిత్రితో సంప్రదించిన జ్ఞాపకం లేదు. చదువుల విషయం తనకేం తెలుసు గనక? బయటి ప్రపంచం మొహం చూడని సావిత్రి తనకు ఎందులో చేయూతనివ్వగలదు? అందుకే ఏ విషయమూ సావిత్రితో సంప్రదించాలన్న ఆలోచనే రాలేదు తనకు.

'వేణు పుటకల తర్వాత ఒకసారి తను, సావిత్రి, అక్కయ్యతో కలిసి గుడికి వెళ్లారు. అందరిలాగే గంట మోగించబోయిన సావిత్రికి గంట అందలేదు. గంట అందుకోవటానికి సావిత్రి అవస్థ గమనించిన తనకు నవ్వు వచ్చింది. అక్కడే అక్కగారు ''మనుషులూ కురచ-బుద్ధులు అంతకంటే కురచ. ఏ జన్మలో ఏ పూజ చేశావో మా రఘు లాంటి మొగుడు దొరికాడు-కోతికి కొబ్బరికాయ దొరికినట్టు'' అంటూ లేచింది. సావిత్రి నోరు మెదపలేదు. తనవైపు చూసి తన నవ్వు గమనించి తలదించుకున్నది.

'అప్పుడైనా సావిత్రి నోరు తెరిచి జవాబు చెప్పవలసింది' ఎక్కడినించో మనసు బాధ్యతను బదిలీ చేస్తున్నది.

'ఏం నువ్వెందుకు నోరు మెదపలేకపోయావ్? అసలు సావిత్రికి గంట అందనంత మాత్రాన నీకు నవ్వెందుకు వచ్చింది? సావిత్రి పొట్టా పొడుగా అన్న విషయం పెళ్లిచూపులనాడు తెలియదా? నాలుగుసార్లు అటూ ఇటూ నడిపించి మరీ పరిశీలించిందిగా నీ అక్క? నువ్వేం ఆజానుబాహువా? లేక నువ్వు కూడా సావిత్రి బుద్ధి కురచ అనే నిశ్చయించావా? లేక ఎదుటిమనిషి అవస్థపడుతుంటే చూసి ఆనందించే తత్త్వమా తమది?' అంతరంగ తరంగాలు.

తన దగ్గర నిజంగానే జవాబు లేదు. ఒక విధంగా తన తెలివితేటలకూ సామర్ధ్యానికి సావిత్రి సరితూగదనే భావం అనాలోచితంగా తన మనసులో ప్రవేశించి పరిస్థితుల ప్రభావంతో బలంగా వేళ్లూనింది. దాంతోనే తమ ఇద్దరి నడుమ నిశ్శబ్దం-ఎన్నడో 40 ఏళ్లనాడు మిడికిన నాలుగో తరగతి- తర్వాత అక్కడే ఆగిపోయింది. అందుకే తమ ఇద్దరి మధ్య మౌనం అఖాతం అయింది. సహజమేగదా. తను స్కూల్ ఫైనల్ నించి సంసారం ఈదుతూ ప్రైవేటుగా చదివి ఇంటర్, బి.ఎ., లా పాసయ్యాడు. ప్లీడరు గుమాస్తా చేసి ఊళ్లోనే పేరున్న ప్లీడరు అయ్యాడు. తను ఎంత శ్రమించి పురోగమించాడు? సావిత్రి-కాపురానికొచ్చిన తర్వాత ఒక పుస్తకం ముట్టుకున్న పాపాన పోలేదు. ఒక పేపరు చదివే అలవాటు లేదు. ఏదైనా ఒక కొత్త విషయం తెలుసుకుందామనే ఆసక్తిలేదు. అన్నీ పాతకాలపు అలవాట్లే. ఈనాటికీ ఆ చీర సరిగ్గా కట్టుకోవడం తెలీదు. అలాంటి మనిషితో తనలాంటి వాడు ఎలా...

## అందరితో చేస్తా

'చిత్రం'తో తెలుగు తెరని ఉర్రూతలూగించిన రీమాసేన్ గుర్తుందా? ఇప్పుడామె చాలా బిజీగా ఉంది. కొత్త సినిమా 'నీతో వస్తా'తో తెర ముందుకొచ్చింది. 'ఈసినిమా చాలా బాగుంది అంటూ ఫోన్ కాల్స్ వస్తున్నాయి' అని చెబుతున్న రీమా ఆ చిత్ర దర్శకుడు అజయ్‌కుమార్‌ని ఆకాశానికెత్తేస్తుంది. తెలుగులో అందరు దర్శకులతో సినిమాలు చేయాలని ఉందంటున్న రీమా 'వీడే' చిత్రంలో రవితేజ సరసన నటిస్తోంది. ఈ చిత్రం నవంబర్‌లో విడుదలకి సిద్ధం అవుతోంది. తమిళంలో కూడా నటిస్తున్న రీమాకి కొంత గ్యాప్ వచ్చినా అవకాశాలు బాగానే వస్తున్నాయి. వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకిసాగితే ఆమెకి తిరుగే ఉండదంటున్నారు.

'నీలాంటివాడు అలాంటి మనిషితో ఎలానా? కాపురానికి వచ్చిన కొత్తల్లోనే ఎంతమందికి వండి వార్చేదో జ్ఞాపకం ఉన్నదా? తను తిన్నదా లేదా-అన్న విషయం 'నీలాటివాడి'కి తోచిందా అసలు! ఇంట్లో అరడజను మంది తింటుంటే నీ సంపాదనలో తను సరైన బట్ట కట్టుకుందో లేదో-'నీలాటివాడు' చూశాడా? తన బిడ్డపేరు ఇంకొకళ్లు మారుస్తుంటే-నీ పరువు కాపాడటం కోసం, నీ మనశ్శాంతి భంగం కాకూడదని-తను మౌనం వహించిందని 'నీలాంటివాడికి' తెలుసా? ఈ సంస్కారం ఏ డిగ్రీలో చెప్తారు? నువ్వు ఇంటర్, బి.ఏ., లా చదువుతున్నప్పుడు పిల్లల

## బిపాసా బాధ

**తారల ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకుని వివిధ కంపెనీలు వారిని తమ కంపెనీలకి బ్రాండ్ అంబాసిడర్స్‌గా నియమించుకుంటుంటాయి. అలాగే పలు కంపెనీల తమ బ్రాంచీ ప్రారంభోత్సవాలకు పిలుస్తుంటాయి. ఇలా వచ్చినందుకు వారు కొంత పారితోషికాన్ని తీసుకుంటుంటారు. ఇదిలా ఉంటే తామడిగినంత ఇచ్చాకే ఫంక్షన్స్‌కి వెళ్లడం మంచిదని సలహా ఇస్తోంది బిపాసా. ఎందుకంటే ఈమధ్య ఆమె ఓ పెర్‌ఫ్యూమ్ కంపెనీ ఫంక్షన్‌కి హాజరైంది. కానీ బిపాసా అడిగిన మొత్తం ఇవ్వడానికి కంపెనీ నిరాకరించింది. తమని పిలిచి వ్యాపారం పెంచుకునే కంపెనీలు తమకివ్వాల్సిన పారితోషికం విషయంలో ఇలా కిరికిరి పెట్టడం బాగాలేదంటోంది.**

ఆలనపాలన ఎవరు చూశారు? వాళ్లతో నువ్వెంత సమయం గడిపావు? నువ్వు ఇల్లు కట్టించినప్పుడు- ఇంటి మీద నువ్వెంత టైం వెచ్చించావు? నువ్వు పడేసిన డబ్బుతో నీ కంట్రాక్టర్ అంతా ఆదర్శవంతంగా కట్టాడా? నెలకో అరగంట నువ్వు పారేసిన సలహాలమేరకు కట్టాడా? పేరొందిన ప్లీడరుగా నువ్వు ఆఫీసురూంలో మంతనాలు జరుపుతూంటే సమయానుకూలంగా నీ స్నేహితులకు పార్టీలకు, పెద్దమనుషులకు కాఫీలు, టిఫిన్లు ఎక్కడినించి వచ్చాయనుకుంటున్నావ్? ఈ టివి యుగంలో నీ నలుగురు పిల్లలు బుద్ధిగా చదువుకుని ప్రయోజకులయ్యారంటే-ఇది నీ పెంపకంలో జరిగిందా?

నువ్వు కష్టపడి ప్లీడరు గుమాస్తా నుంచి ప్లీడరువయ్యావ్. కంగ్రాచ్యులేషన్స్! నీతోటి జీవితం పంచుకున్న వ్యక్తిని గురించి నువ్వెప్పుడయినా ఆలోచించావా? నలభై సంవత్సరాల్లో ఆమె ఎన్నిసార్లు జబ్బు పడిందో తెలుసా! ఎస్-డాక్టర్‌ను పిలిపించావ్-మందులిప్పించావ్. అంతకుమించి ఏనాడైనా ఆమె పక్కన కూర్చొని-సావిత్రీ ఎలా వున్నావని మనస్ఫూర్తిగా పరామర్శించావా? ఈ పాయింట్ లా పుస్తకాల్లో లేదా? ఆమె వార్తాపత్రికలు, ఇంకా పుస్తకాలు చదివి ఆధునిక మహిళ కాలేదంటావా? ఆమెకు ఎటువంటి అవకాశం ఉందో నువ్వు గమనించావా? ఆమెకు నువ్వే విధంగా తోడ్పడ్డావు? గుఱ్ఱపు స్వారీ చేస్తూ, డాన్సు చేస్తూ, పరుగెత్తుతూ, ఈతకొడుతూ పాటలు పాడటానికి ఆమె ఏమైనా సినిమా హీరోయిన్ అనుకున్నావా! అటువంటి ఫీట్సు ఏమైనా నువ్వు చేశావా? ఇంటర్, బి.ఏ., లా చదివినప్పుడు లాయర్‌గా ప్రాక్టీసు చేసినప్పుడు-టాయిలెట్‌లో న్యూస్ పేపరు చదవటం, ముప్పూటలూ భోంచెయ్యటం తప్ప నువ్వేం చేశావు? ఎందుకని? అంతా వడ్డించిన విస్తరిలావుంటే భోజనం చెయ్యటానికి తప్ప నీకు తీరిక లేదు. నీ భార్య మాత్రం చదువు, లోకజ్ఞానంలో నీ స్థాయికి ఎదిగి, సంగీతం, నాట్యం



నేర్చుకొని అందాల బొమ్మలా ఎదురవ్వాలి. ఎక్కడిదీ న్యాయం? ఆవిడ నీ అంతస్థుకి ఎదగాలనుకున్నావ్‌గానీ నువ్వేనాడయినా ఆమె అంతస్థుకి వెళ్లి ఆమె దృక్పథంతో ఆలోచించావా?

★ ★ ★

చెంప ఛెళ్లుమన్నట్లు అయి చటుక్కున మెలకువలోకొచ్చాడు రఘునాథం. చీకటి పడుతోంది. ఇంట్లో పడగ్గదిలోనూ తను పడుకున్న హాల్లోనూ లైట్లు వెలుగుతున్నై. బెడ్‌రూంలో నుంచి ఏదో టీవీ ప్రోగ్రాం శబ్దం వినబడుతోంది.

మసగ్గా ఉన్న కళ్లజోడు తుడిచి సరిచేసుకుని పడగ్గది వైపు నడిచాడు రఘునాథం.

టీవీలో ఏదో సీరియల్ నడుస్తున్నది. మంచం మీద టీవీ వైపు తిరిగి పడుకొని ఉన్నది సావిత్రి. కళ్లు టీవీ వైపే ఉన్నాయిగాని టీవీ చూడటం లేదు. కళ్ళ వెంట కారిన నీరు చెక్కిళ్ల మీద చారికలు కట్టింది.

''సావీ!'' పక్కనే కూర్చుంటూ ఆర్ద్రంగా రఘునాథం గొంతు. ఉలిక్కిపడి సర్దుకుని లేచి కూచుంది సావిత్రి.

''లేవకు. అలాగే కూర్చో'' సావిత్రి చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అన్నాడు. ఆ స్పర్శలో అంతటి అనుభూతి ఉంటుందని అప్పుడే తెలిసింది మొదటిసారిగా రఘునాథానికి.

సావిత్రి సంభ్రమంగా భర్తవైపు చూసింది.

''వేణు, శిరీష, అమ్మమ్మతల్లి అందరూ వెళ్లిపోతే ఇల్లు బావురుమంటోంది గదూ!'' సావిత్రి చేతిగాజులు సవరిస్తూ అన్నాడు రఘునాథం.

''ఇల్లుకాదండీ, నా గుండె బావురుమంటున్నది!'' చెలియలి కట్ట తెగింది.

రఘునాథం భుజం మీద తలవాల్చి జీవితంలో మొట్టమొదటిసారిగా-కన్నీటితో తడుస్తున్న అతని లాల్చీలో ముఖం వొత్తుకుంటూ గుండె బరువు దించుకోసాగింది సావిత్రి.

రఘునాథం మెల్లగా ఆమె తల నిమురుతూ ''ఊరుకో సావీ! పిల్లలు పెద్దవాళ్లయ్యారు. వాళ్ల బాధ్యతలు వాళ్లకు తప్పవు. ఇన్నేళ్లుగా నువ్వు నాకు నిశ్శబ్దంగా తోడు నడిచావు.

ఈ క్షణం నుంచి నేను నీకు తోడు. ఒట్టు'' అన్నాడు కళ్లు చెమర్చుతుండగా.

★ ★ ★

రాత్రి ఎనిమిదిన్నరకు కంప్యూటర్ క్లాస్ నించి తిరిగి వచ్చిన ప్రియ డ్రాయింగ్ రూంలో కూర్చుని..ఒక ప్లేటులోంచి మైసూర్‌పాక్ తింటూ, నవ్వుకుంటున్న అమ్మనూ నాన్ననూ చూసి స్థాణువైపోయింది.

✤